సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

| సంపుటి : 02 | సంచిక : 58 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 17.06.2025 |
|---|---|---|---|---|

## లాభ సాటి పంటలపై
# దృష్టి పెట్టాలి

- రైతులు సంక్షేమానికి రూ.70 వేల కోట్ల ఖర్చు చేశాం
- 9 రోజుల్లో రైతు భరోసా డబ్బులు
- సోలార్ విద్యుత్ ఉత్పత్తి కు ప్రణాళికలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2 లో





2 లో

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి




## సామాజిక చైతన్యం లయన్స్ లక్ష్యం కావాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్
- ఘనంగా లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ వేడుకలు
- నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

3 లో

wanted

విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింద నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**డీఈఓకు వినతిపత్రం అందజేసిన టీఎస్‌జేయూ**

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఈ మేరకు టీ ఎస్ జే యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు. వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. కాగా డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్ కుమార్, కోశాధికారి కొన్నే ఉపేందర్, కార్యవర్గ సభ్యులు చేల్లోజు నవీన్ కుమార్, ఓంకార్, గన్ను కార్తీక్, ఎండీ అఫ్రోజ్, ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.





# లాభ సాటి పంటలపై దృష్టి పెట్టాలి

- రైతులు సంక్షేమానికి రూ.70 వేల కోట్ల ఖర్చు చేశాం
- 9 రోజుల్లో రైతు భరోసా డబ్బులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జనగామ, మన చౌరాస్తా :**

లాభ సాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు నేస్తం కార్యక్రమం లో భాగంగా 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి, రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ చీటకోడూరు రైతు వేదిక నుంచి హాజరయ్యారు. ఆచార్య జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1031 రైతు వేదికలో నూతనంగా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీ.ఎస్ కె. రామ కృష్ణా రావుతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని , గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. గత పాలకులు 4 విడతల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే రైతులకు మిత్తి మాత్రమే జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, తాము అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని అన్నారు. వరి పండించడంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను తెలంగాణ దాటిందని అన్నారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్ల ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు బీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలలో లక్షా ఒక వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ



మనం చేసిన రుణమాఫీ పై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేల పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు అందించామని, గతంలో నోటిఫికేషన్ల కోసం ఉద్యమాలు చేసిన యువత, నేడు ఆలస్యంగా ఇవ్వమని కోరుతూ ధర్నా చేస్తుందని అన్నారు. సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు.

రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏ.ఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు తప్పుతుందని, భూసారం పెరుగుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని, రైతుల భూములలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసి అంబానీ ఆదానీలతో వారు పోటీపడే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదికలలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. వ్యవసాయ ఫీలింగ్ యాక్ట్ తీసుకుని వచ్చి పేదలకు గతంలో ఇందిరమ్మ భూములు పంచి పెట్టిందని, ఆదివాసి గిరిజనులకు పోడు పట్టాలు అందించిందని అన్నారు.





జూలై 6న కెమిస్టు అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్

## పట్టణ కమిటీ ఎన్నికలు

**జనగామ, మన చౌరాస్తా :** జూలై 6న కెమిస్టు అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు బడుగు ఆంజనేయులు తెలిపారు. పట్టణంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 27 నుంచి 29 వరకు కెమిస్టు భవనంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు నామేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. 30న నామినేషన్ల పరిశీలన, జూలై 1న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. అనంతరం 6వ తేదీన పోలింగ్ నిర్వాహణ, అదే రోజు ఎన్నికల ఫలితాల వెల్లడి ఉంటుందని వివరించారు. ఆసక్తి కల సభ్యులు అసోసియేషన్ ఎన్నికల్లో పోటీ చేయవచ్చని తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామం సెంటర్ వన్ లో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నూతనంగా నమోదైన పిల్లలతో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలో పౌష్టికాహారంతో పాటు విద్య ఆటపాటలతో నేర్పించడం జరుగుతుందన్నారు. పిల్లలను ప్రతి రోజు అంగన్‌వాడీకి పంపాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, ఆశ వర్కర్లు, ఆయమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణ పరిసర ప్రాంతంలో నేడు మంగళవారం రోజున రెండు గంటలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చేర్యాల ఏ ఈ కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. చేర్యాల 33/11 KVSS మరమ్మత్తు పనుల నిమిత్తం సరఫరా నిలిపివేయబడుతున్నందున విద్యుత్ వినియోదారులు సహకరించాలని కోరారు.

## యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి




**నల్లగొండ, మన చౌరాస్తా :** 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21న ఎం.వి.ఆర్ స్కూల్ ఆవరణలో జరిగే యోగాడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం యోగా డే పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్ రెడ్డి, డిఎంహెచ్‌వో శ్రీనివాస్, జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగాసమితి అధ్యక్షుడు నాగులపల్లి శ్యాంసుందర్, యోగ గురువులు కరుణాకర్, పున్న వెంకటేశ్వర్లు, కంది భజరంగ్ ప్రసాద్, కోట్ల సైదులు, జినుగు వెంకట్ రెడ్డి, సింగం ప్రవీణ్, శివ, జినుగు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలు, డీడీలు కట్టుకొని పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం కోరింది. ఈ మేరకు సోమవారం సంఘం ఆధ్వర్యంలో జనగామ రూరల్ ఏఈకి వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ మండలంలో గత రైతుల పొలాల్లో 30, 40 సంవత్సరాల కింద ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని, తద్వారా రైతులు, పశువులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. వాటిని మార్చాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ భీరయ్య, నాయకులు విజయ్ కాంత్, రజనీకాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక చైతన్యం లయన్స్ లక్ష్యం కావాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్
- ఘనంగా లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ వేడుకలు
- నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం










**జనగామ, మన చౌరాస్తా :** సామాజిక రుగ్మతల నివారణకు అవగాహన అనివార్యం అని జనగామ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్ ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్లో జరిగిన లయన్స్ క్లబ్ జనగామ స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్లబ్బ అధ్యక్షుడు లయన్ వై సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు లయన్స్ క్లబ్బులు ఆరోగ్య విషయంలో విద్యారంగ విషయంలో చేసిన సేవలు అభినందనీయమని అన్నారు ఆ కార్యక్రమాలు ప్రస్తుతం ప్రభుత్వం కూడా ఎక్కువ స్థాయిలో చేస్తున్నదని అంటూ లైన్స్ క్లబ్బులు ప్రస్తుతం సమాజానికి ఇబ్బందిగా ఉన్న సామాజిక రుగ్మతల అవగాహన పట్ల ప్రజలను చైతన్యవంతులు చేయాలని సూచించారు గ్లోబల్ వార్మింగ్ పర్యావరణ పరిరక్షణ ప్రత్యేకంచి ప్లాస్టిక్ నిషేధం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం అనివార్యం కనుక లయన్స్ క్లబ్ లు రానున్న రోజులలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తూ అధికారులుగా తమ వంతు సహకారము ప్రోత్సాహం తప్పనిసరిగా లయన్స్ క్లబ్ లకు ఉంటుందని తెలియజేశారు జనగామ పట్టణంలో సుందరీకరణ కార్యక్రమం కింద బతుకమ్మ కుంట ప్రాంతంలో అందరికీ ఉపయుక్తంగా ఉండే పార్కు ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. తాను పాఠశాల విద్యార్థిగా ఉన్న సమయంలో అహ్మదాబాద్ లో లయన్స్ క్లబ్ కార్యక్రమాల గురించి తెలుసుకున్నా కానీ పాల్గొనలేకపోయానని ప్రస్తుతం ఒక అధికారిగా పాల్గొనడం సంతోషదాయకం అని అన్నారు. 50 సంవత్సరాలుగా జనగామ ప్రాంతంలో సేవలందించిన లయన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేకించి వ్యవస్థాపక సభ్యులకు అభినందనలు తెలిపారు. ముఖ్య అతిథి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ను క్లబ్ పూర్వ అధ్యక్షుడు రీజియన్ చైర్మన్ (డి) చంద్రగిరి శ్రీనివాస్ సభకు పరిచయం చేసారు. ఈ సందర్భంగా స్థానిక అగ్రగామి పత్రిక ప్రచురించిన ప్రత్యేక సంచికను గౌ. అతిథులు ఆవిష్కరించారు. అలాగే క్లబ్ వ్యవస్థాపక సభ్యులు, పూర్వ అధ్యక్షులు, ఎల్ సి ఐ ఎఫ్ కు నిధులు విరాళంగా ఇచ్చిన మెల్విన్ జోన్స్ ఫెలో సభ్యులను సన్మానించారు. అలాగే ఈ వేడుకలో పాల్గొన్న అతిథులను ఘనంగా సన్మానించారు. తొలుత ప్రోగ్రాం కమిటి చైర్మన్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కె. గోవింద్ రాజ్ క్లబ్ చరిత్రను సింహావలోకనం చేస్తూ క్లబ్ చరిత్రను సంక్షిప్తంగా వివరించారు. సేవల తో పాటు నాయకత్వ పురోభివృద్ధికి, క్లబ్ ల విస్తరణ కు కృషి చేసి ప్రస్తుతం జిల్లాలో ఉన్న క్లబ్ లలో అత్యధిక శాతం జనగామ వంశ వృక్షం నుండి వచ్చినవేనన్నారు. క్లబ్ అధ్యక్షుడు సంజీవరెడ్డి అతిథులకు పేరు పేరున సంబోధిస్తూ స్వాగతం చెప్పారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న లయన్స్ ఇంటర్నేషనల్ గ్యాట్ ఏరియా లీడర్ లయన్ దీపక్ భట్టాచార్జీ మాట్లాడుతూ క్లబ్ వ్యస్థాపక కార్యదర్శి ఇటీవల దివంగతులైన కాసం అంజయ్య సేవలను గుర్తుచేస్తూ భవిష్యత్ జనగామ క్లబ్ ఆదర్శ క్లబ్ గా వెలుగొందగలదని అభిలషించారు. ఈ సందర్భంగా సభ్యులకు ఆయన ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు పక్షాన సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవడం, గవర్నర్ గా తాను ఉండడం ఆనందదాయకం అన్నారు. క్లబ్ 51 వ అధ్యక్షుడు గా అడ్వకేట్ బి. దయాకర్ రెడ్డి, కార్యదర్శిగా సిహెచ్ బాబురావు, కోశాధికారిగా కాశం సుకుమార్ వారి టీం కార్యవర్గ సభ్యులచేత ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ ఎం. సుధాకర్ రెడ్డి పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా త్యాగానికి ప్రతీక అయిన రక్త దాన శిబిరం నిర్వహించి రక్తదానం చేశారు. జనగామ క్లబ్ సభ్యులను అభినందిస్తూ మల్టిపుల్ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, మల్టిపుల్ విస్తరణ చైర్మన్ లయన్ ఎస్. ఎం. రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు డా. కే. రాజేందర్ రెడ్డి, డా. డి .లవకుమార్ రెడ్డి, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, టి. లక్ష్మీ నరసింహ రావు, ముచ్చ రాజిరెడ్డి, కన్న పరశురాములు శుభాశీసులందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపిన వారిలో జిల్లా క్యాబినెట్ కార్యదర్శి సయ్యద్ హబీబ్, క్యాబినెట్ కోశాధికారి (డి) చల్లా రఘునాథ్ రెడ్డి, గ్యాట్ జిల్లా లీడర్స్ డా. వి. శారద, ఆర్. రమణారెడ్డి, టి. వెంకటీ రెడ్డి, డా . జి. ప్రమోద్ కుమార్ గుప్త, క్రిష్ణ జీవన్ బజాజ్, కె . సుభాష్, జిల్లా చీఫ్ సెక్రటరీ సర్వీసెస్ మార్గం ప్రభాకర్, రేగూరి వెంకన్న, కె. రాంగోపాల్ రెడ్డి రీజియన్ చైర్మన్ లు చందుపట్ల రెడ్డి, జోన్ చైర్మన్ లు శ్రీభాష్యం రఘు, కె. ఉపేందర్, ఫజ్జూరి జయహరీ , గోపయ్య, కె. ఉప్పలయ్య, అల్లాడి ఈశ్వర్ రావు, టి. వెంకట నారాయణ, మరలా బిక్షపతి, చందా హన్మంతరావు, డా. కల్నల్ మాచర్ల భిక్షపతి, టి. కృష్ణా రెడ్డి, బుస్సా సిద్దేశ్వర, జి చంద్రశేఖర్ రావు, జి. రామచంద్రం, మర్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్య

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చనపేట మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు లింగాల లక్ష్మీనారాయణరెడ్డి సహకారంతో లాప్‌టాప్, డాక్టర్ శ్రావణి సహకారంతో రాగిజావ తాగడానికి గ్లాసులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఇర్రి వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడడానికి గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలకిషన్ రావు, రొండ్ల దినేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అమీర్, గొట్టె కనకయ్య, శ్రీవిధ్య, దీక్షిత, మమత, పద్మ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

**జనగామ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోట్ల నర్సింగరావు అన్నారు. ధర్మకంచకు చెందిన 13వ వార్డు ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుల రవి హటాత్తుగా మరణించగా ఆయన కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. రవి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. వారి వెంట 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్, సీనియర్ నాయకులు వంగపల్లి శ్యామ్, తోట సునీల్, గొంగళ్ల రామకృష్ణ, దేవులపల్లి సుదర్శన్, నాగిళ్ల రాజు, తిప్పార ఉప్పలయ్య, ఇల్లెందుల బిక్షపతి, తిప్పారపు రాంచందర్, గొర్రె ఉమేష్, తోట జాన్, మల్లిగారి రాకేష్, గద్దం రాజు, సోమరపు శ్రావణ్, నాగిళ్ళ శ్రీను, చింతల సాయి, ఎర్ర పరమేష్, బొంకూరి రాకేష్, గొంగళ్ల బన్నీ, నాగిళ్ల సాయి, నమిలె కృష్ణ, బొల్లపెల్లి సాయి, జాలియం శివ తదితరులు పాల్గొన్నారు.

# అ'పూర్వ' సమ్మేళనం

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లాలోని అత్రి మహర్షి గురుకుల విద్యాలయంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏనుగు నర్సిరెడ్డి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.







# గ్రీవెన్స్ ధరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు దరఖాస్తుల పైన క్షేత్ర స్థాయి విచారణ చేసి సమస్యలను పరిష్కరించి, సంబంధిత దరఖాస్తు దారులకి సమాచారం అందించాలన్నారు. ఈనాటి గ్రీవెన్స్ కార్యక్రమంలో వివిధ సమస్య లపైన కలెక్టర్ ప్రజల నుంచి 56 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ శాఖలకి చెందిన అధికారులతో పలు అంశాలపై కలెక్టర్ రివ్యూ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడుతూ... మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టేలా మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రొసీడింగ్స్ తీసుకున్న వారి జాబితాను ప్రతీ ఎంపీడీఓ కార్యాలయం లో ప్రదర్శించాలన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయని, మండల స్పెషల్ అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలను విజిట్ చేస్తూ మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమన్ నాయక్, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డీఎస్ వెంకన్న, డీఆర్డీఓ వసంత, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.







# శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోండి

చేర్యాల, మన చౌరాస్తా : ప్రభుత్వం అనుమతి లేకుండా చేర్యాల మున్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతికి సోమవారం విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అనుమతులు లేకున్నా చేర్యాల ప్రాంతంలో శ్రీచైతన్య పాఠశాల అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన కరువైందన్నారు. ఎలాంటి అనుమతులు పొందకుండా విద్యార్థుల నుంచి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వాన్ని, విద్యాశాఖను తప్పుదోవ పట్టిస్తున్న శ్రీచైతన్య పాఠశాల ను వెంటనే మూసివేయాలని వినతి పత్రం కోరినట్లు తెలిపారు.

# బడి బాట ప్రేరణ సాంగ్ ఆవిష్కరణ

జనగామ, మన చౌరాస్తా : ప్రతి ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యత, నాణ్యమైన విద్య, విద్యార్థుల నమోదు పెంచుటకు, విద్యా ప్రాముఖ్యతలను కళ్ళ కు కట్టినట్లు 'చిన్నా కన్నా మీకు చదువేరా మిన్నా..' అంటూ రవీందర్ అల్లూరి రాసిన బడి బాట ప్రేరణ పాటను సోమవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆవిష్కరించారు. ఈ పాటను రవీందర్, టీచర్లు వసంత, జ్యోతి, యువన గానం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీఈవో భోజయ్య, రవీందర్, వసంత, జ్యోతి, బేబీ, యువన, ఓబుల్ కేశ్వాపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, లింగం పాల్గొన్నారు.